
"పాకశాస్త్రంలో ప్రావీణ్యం సాధించి, విదేశాల్లో సైతం గరిట తిప్పిన నలభీమారావుగారికి వంట సామ్రాట్ బిరుదు ప్రదానం. అలాగే చిరుత ప్రాయంలోనే జంతువుల అరుపుల్ని అనుకరించి మిమిక్రీ కళలో ఆరితేరిన ఆరేళ్ళ స్వరసామ్రాట్‌కి పౌరసన్మానం" - పేపర్లో ఆ వార్త చదివిన వినాయకరావుకు కొండంత దిగులు కలిగింది.

"వంటవాడికి ఇస్తున్నారు, చంటాడికి ఇస్తున్నారు బిరుదులు. మరి నాకు ఇవ్వరేమిటి ఏ బిరుదులూ" అని స్వగతంలో అనుకోబోయి పైకే అనేసాడు - ఆ మాటలు విన్న అతడి శ్రీమతి గబగబా అతడి దగ్గరకొచ్చి..., "మీరు కళాకారులూ కాదు, ఏ రంగంలోనూ రాణించినవారూ కాదు. ఒక ప్రభుత్వ రంగ సంస్థలో గుమస్తాగిరి వెలగబెడుతున్నారు. పోనీ ఆ ఉద్యోగమైనా సక్రమంగా చేస్తారా అంటే అదీ లేదు. నెల క్రితం జ్వరం వచ్చి డాక్టరుగారు సెలవు పెట్టి విశ్రాంతి తీసుకోమంటే, ఆయన్ని బతిమాలి 'ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకుని ఆఫీసుకు వెళ్ళిపోయారు... పని చేయడానికి కాదు. రెస్ట్ తీసుకోవడానికి. అలాంటి మీకు సన్మానమా...?" కోపంగా అని వంట గదిలోకి వెళ్ళిపోయింది.



# ఇంటికన్నా ఆఫీస్ ఆనందం

"ఔను... సుబ్బలక్ష్మి చెప్పింది అక్షరాలా నిజం. తను భోంచేసి ఆఫీసుకెళ్ళగానే నిద్దరొస్తుంది. జోగుతూనే ఫైళ్ళల్లో తలదూరుస్తాడు. అటెండరు తెచ్చిన కాగితాల మీద కళ్ళుమూసుకునే సంతకాలు చేస్తాడు. అలా కొన్నిసార్లు అటెండరు చేతిమీద, బల్ల మీదా సంతకాలు పెట్టిన రోజులున్నాయి" అనుకున్నాడు. ఇంతలో గోడగడియారం తొమ్మిది కొట్టింది. అతనిలో ఆత్మారాముడు గంటకొట్టాడు. డైనింగ్ రూమ్‌లోకి నడిచాడు. భార్య వంటచేసి కాలేజీకి వెళ్ళిపోయింది. టేబుల్ మీద తన కోసం ఉంచిన వంటకాలతో సుష్టుగా భోంచేసి, వెంటనే బెడ్‌రూమ్‌లోకి నడిచి నిద్రకు ఉపక్రమించాడు. నిద్రాదేవత కరుణించలేదు. ఇక లాభంలేదని ఆఫీసుకు బయలుదేరాడు.

* * *

వినాయకరావు ఆఫీసు మెట్లెక్కుతూంటే ఒక సహోద్యోగి పలకరించి, " 'స్వపవి'కి దరఖాస్తు పెట్టారట? అన్నాడు". "స్వపవి" అంటే...? అన్నాడు వినాయకరావు అర్థంకాక. "అదే స్వచ్ఛంద పదవీ విరమణ అన్నాడు ఆ వ్యక్తి వివరంగా. వినాయకరావు వెంటనే "బాబూ, నా కొడుకులిద్దరూ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. నా శ్రీమతి కాలేజీలో లెక్చరర్. ఇక నా సంగతి మీకు తెలియంది ఏముంది?! ఎదుగు బొదుగూ లేని గుమస్తా ఉద్యోగం. అందుకే మీ పరిభాషలో 'స్వపవి'కి దరఖాస్తు పెట్టాను. దానికి రెండునెలల గడువుంది. ఈలోగా ఆఫీసుకూ సెలవు పెట్టాను" అంటూ తన సీటుకు చేరుకున్నాడు. రోజూ లాగే తన టేబుల్ మీద ఫైళ్ళు దొంతరగా పెట్టి, కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు. క్షణంలో నిద్రలోకి జారుకున్నాడు – అరగంట తరువాత వినాయకరావు ముఖానికి చల్లగా తగిలింది. కళ్ళు తెరిచాడు. అటెండరు ముఖం మీద నీళ్ళు జల్లుతున్నాడు. 'ఏమిటీ ఆకస్మిక మేఘమదనం?' అనుకుంటూ చిరాగ్గా కళ్ళు తెరిచాడు. "మేనేజరు గారు పిలుస్తున్నారు" అంటూ అటెండరు వెళ్ళిపోయాడు. మేనేజరు గారి కేబిన్‌లోకి నడిచాడు. "అయ్యా మీరు ఇంటిదగ్గరే విశ్రాంతి తీసుకుంటే మంచిది. మీరు నిద్రపోవడం వల్ల నష్టంలేదు గానీ, మీ గురక భరించలేమంటున్నారు..." అన్నారు మేనేజరుగారు. ఆయన మాటల్లోని వ్యంగ్యాన్ని గమనించి "సారీ సార్!" అని బయటకు వచ్చేసాడు వినాయకరావు.

సీట్లో కూర్చున్న వినాయకరావుకి దిగులు కలిగింది. 'ఏ గుర్తింపూ లేని జీవితం. పైగా నలుగురిలోనూ నవ్వులపాలవుతున్నాను. నాకూ ఎవరైనా సన్మానం చేసేవరకూ ఇలాంటి అవమానాలు తప్పవు!' అనుకుంటూ మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు. "సార్!" అనే పిలుపుతో వెంటనే కళ్ళు తెరిచాడు ఎదురుగా ఒకమ్మాయి. ఒక లావుపాటి పుస్తకం అతడికిస్తూ, "సార్ నేను ఎంబియ్యే స్టూడెంట్‌ని. వంటల పుస్తకాల అమ్మకం నా ప్రోజెక్ట్ వర్క్. వెయ్యి రూపాయల

డాక్టర్ ఎమ్. సుగుణరావు

పుస్తకం వందరూపాయలకే అమ్ముతున్నాం, పైగా ఈ పుస్తకంలోని ఒక వంటకాన్ని ప్రాక్టీసు చేసి, త్వరలో మేము నిర్వహించే వంటల పోటీలో దాన్ని ప్రదర్శిస్తే, మీకు మంచి బహుమతితో పాటు కంపెనీ వారిచేత ఘనంగా సన్మానమూ జరుగుతుంది..." అంటూ ఆమె ఊరించింది.

ఆమె మాటలకు వినాయకరావు ఆనందపడి, 'ఎలాగోలా తనకు సన్మానం జరగడమే కావాలి' అనుకుంటూ ఆ పుస్తకం కొని ఇంటికి బయలుదేరాడు.

* * *

భార్య కాలేజీ నుంచి రాగానే వంటల పుస్తకం చూపించి, "ఇవాళ్టి నుంచి వంట పని నాదే. వంటల్లో ప్రావీణ్యం సంపాదించి, ఆ కంపెనీ వారి సన్మానం పొందుతాను..." అన్నాడు హుషారుగా. అతడి మాటలకు సుబ్బలక్ష్మి కోప్పడి, "మీరు చేసే వంటలు తినడానికి ఎవరూ ఇక్కడ రెడీగా లేరు... అవేవో మీరే చేసుకుని తినండి, ఇవాళ నేను ఉపవాసం..." అంది.

భార్య మాటలకు అలవాటుపడిన వినాయకరావు అవేమీ పట్టించుకోకుండా పుస్తకం తిరగేసి, తనకు బాగా ఇష్టమయిన మైసూర్ పాక్ చేయడం మొదలుపెట్టాడు. గంటసేపు కష్టపడేసరికి మైసూర్‌పాక్ బదులు, మైసూరు పాకం తయారయింది. అప్పటికే అర్ధరాత్రయ్యింది. ఆకలికి తాళలేక ఆ పాకాన్ని గిన్నెలో పోసుకుని తాగాడు. మిగిలిన దానిని ఫ్రిజ్‌లో దాచి నిద్రలోకి జారుకున్నాడు.

* * *

సహారా ఎడారిలో ఫిబ్రవరి, 1979 లో మంచు కురిసింది.

వినాయకరావు ఉదయం నిద్రలేచేసరికి కడుపంతా భారంగా అనిపించింది. అప్పటికే సుబ్బలక్ష్మి తయారై కాలేజీకి వెళ్ళిపోయింది. 'ఏదయినా టాబ్లెట్ వేసుకుంటేనో...!' అనుకున్నాడు. 'స్వయం చికిత్స ప్రాణాంతం' అని భయపడ్డాడు. డాక్టర్‌కి చూపించుకుంటేనే మంచిది అనుకుంటూ ఇంటికి తాళం వేసి బయలుదేరాడు.

రెండు వీధులు దాటేసరికి ఒకచోట 'సాహితీ క్లినిక్' అనే బోర్డ్ కనబడడంతో లోపలకు వెళ్ళాడు. అప్పటికే నలుగురు కూర్చొని ఉన్నారు. ఒక కుర్రాడొచ్చి వినాయకరావుకి టోకెన్ ఇచ్చాడు. వినాయకరావు కడుపులోని బాధను మరిచిపోవడానికి అక్కడే ఉన్న ఒక వార్తాపత్రికని తీసి చదవడం ప్రారంభించాడు. ఒక ప్రకటన అతడిని ఆకర్షించింది.

"పేరు పడ్డ" రచయితలకు పురస్కారం. నగర పౌరుల సమక్షంలో అపురూపమైన సత్కారం. మీరు ఒక కథ రాసి పంపండి, అది మాకు నచ్చితే, మా సంస్థ ఉగాదినాడు విడుదల చేసే సావనీర్‌లో ప్రచురించబడుతుంది. అలా పేరు పడ్డ రచయితలకు ఉగాది పురస్కారం.

ఇట్లు
సాహితీ ముత్యం
సాహితీ సంస్థ

ఆ ప్రకటన చదివి వినాయకరావు ఆలోచనలో పడ్డాడు. ఇంతలో అతనికి పిలుపొచ్చింది. డాక్టరున్న గదిలోకి నడిచాడు. తెల్లటి లాల్చీ, పైజమాతో కూర్చున్న వ్యక్తిని చూసి, 'డాక్టరేమిటి ఈ అవతారంలో ఉన్నాడు?' అనుకున్నాడు. టేబుల్ మీద స్టెతస్కోపు, బిపి ఆపరేటసు... రెండూ లేవు. 'ఈయనేం డాక్టరురా బాబూ' అనుకుంటూ "నా కడుపులోనిది బైటకు

రావడం లేదు. అజీర్తి చేసింది. స్వయంపాకం తిన్నాను" అన్నాడు. వెంటనే ఆ వైద్యుడు "మీ బుర్రలో అపరిమితంగా వస్తున్న ఆలోచనలను బయటకు లాగలేకపోతున్నారు. స్వయంపాకాన్ని తెలుగు సంస్కృతికి ప్రతీకగా వాడేరు, బావుంది మీరు మంచి అస్పష్టకవిగా రాణిస్తారు" అన్నాడు.

డాక్టరు ఏం మాట్లాడుతున్నాడో వినాయక రావుకు అర్థం కాలేదు. "మనం ఎవరికైనా ఇచ్చే స్వయంపాక దానం గురించి కాదు నేను చెప్పేది, నేను స్వయంగా చేసుకుని మైసూరు పాకం తిన్నాను. కడుపులో భారంగా ఉంది, బైటపడే మార్గం చెప్పండి..." అన్నాడు డాక్టరుతో.

ఆయన లేచి నుంచుని, సిగరెట్ వెలిగించి, పొగ రింగుల్లాగా వదులుతూ "మీరు సర్రియలిస్టిక్‌గా అంటే అర్థం అన్యాపదేశంగా, అంతర్లీనంగా మాట్లాడుతున్నారు, అలాగే రాయడానికి ప్రయత్నించండి" అన్నాడు.

వినాయకరావుకి మతిపోయింది 'ఎరక్క పోయి ఈ పిచ్చి డాక్టరు పాలబడ్డాను, నేను చెప్పేది వినకుండా ఏదేదో మాట్లాడుతున్నాడు. ఈయనకు అర్థం అయ్యేలా ఎలా చెప్పాలి?' అని ఆలోచనలో పడేసరికి, టీవీలో బధిరుల కోసం వార్తలు చదివే ఎనౌన్సర్ గుర్తుకొచ్చింది. వెంటనే తన కడుపు పట్టుకొని రెండువేళ్ళు చూపిస్తూ మూఖాభినయం ప్రారంభించాడు. అప్పటికి ఆ డాక్టర్‌కి అసలు విషయం అర్థమయింది. "క్షమించండి... మీరు పొరపాటు పడ్డారు. మాది సాహితీక్లినిక్ అంటే సాహితీ వైద్యం, మిమ్మల్ని రచయితలుగానో, కవులుగానో, విమర్శకులుగానో చేయగలిగే సాహితీ వైద్యం మీకు అందజేయగలం. మీరు కడుపు నొప్పికి వైద్యం దొరుకుతుందని పొరపాటుగా వచ్చారు" అన్నాడు.

ఆయన మాటలకు వినాయకరావు ఆలోచనలో పడ్డాడు. క్షణం క్రితం తను చూసిన కథలపోటీ ప్రకటన గుర్తు కొచ్చింది. 'రచయితగా మారి, ఆ కథల పోటీకి కథ రాస్తే సన్మానం ఖాయం' అనుకొని – "అయ్యా నేను ఒక


స్వగృహ ఫుడ్స్

*Best Compliments From:*

**swagruha foods**

Opp. P.W.D. Grounds, M.G. Road, VIJAYAWADA-10.
Ph: 2475763, Fax: 0866 - 2480200

Eluru Road (Canara Bank Building)
Near Vijaya Talkies, VIJAYAWADA-2
Ph: 6526263

10/2, Arundelpet
GUNTUR - 522 002
Ph: 2235350

Visit us: www.swagruhafoods.net

లుబ్ధప్రతిష్ఠుడైన రచయితనవుదామనుకుంటు న్నాను. మీ దగ్గరకు రావడం యాధృచ్ఛికం..." అన్నాడు వినాయకరావు తను వాడిన పదాలకు తనే మురిసిపోతూ

"లబ్ధప్రతిష్ఠుడు" అనేది సరైన పదం. సరే... మీకు ఏ రకమైన వైద్యం కావాలి?" అన్నాడా యన.

"ప్రస్తుతానికి ఒక కథ రాయగలిగే శిక్షణ ఇప్పించండి" అన్నాడు వినాయకరావు విన యంగా.

"సరే మీ జీవితంలో జరిగిన ఒక విచిత్ర సంఘటన గురించి రాసి తీసుకురండి, దాన్నే కథగా మలుద్దాం" అన్నాడు ఆ సాహితీ వైద్యుడు.

ఆ మాటలు వినాయకరావుకు నచ్చాయి. "థాంక్స్... మళ్ళీ కలుస్తాను" అన్నాడు.

"కన్సల్టింగ్ ఫీజు వందరూపాయలు కౌం టర్‌లో ఇచ్చి వెళ్ళండి" అన్నాడు ఆయన ముక్తా యింపుగా.

ఆరోజు సాయంత్రం సుబ్బలక్ష్మి కాలేజీ నుంచి వచ్చి వినాయకరావుని ఆస్పత్రికి తీసుకు వెళ్ళి చూపించింది. ఆ ఆస్పత్రి వారిచ్చిన మం దులు వేసుకున్న తరువాతే స్వయంపాకం మిగి ల్చిన చేదు జ్ఞాపకం అతన్ని వదిలిపెట్టింది.

* * *

తరువాత రోజుకి అతను చేసిన పాకం గట్టిపడింది. పారెయ్యడం ఇష్టంలేక దానిని తీసుకుని గాజువాకలోని తన అక్కయ్య ఇంటికి బయలుదేరాడు. అక్కయ్య ఇంటి తలుపు కొట్ట గానే తలుపు తెరుచుకుంది, ఐదేళ్ళ కుర్రాడు బైటకొచ్చి "అమ్మతోడు అడ్డంగా నరికేస్తా" అంటూ తలుపు మూసాడు. వినాయకరావు మళ్ళీ తలుపుకొట్టాడు. ఆ కుర్రాడు మళ్ళీ తలు పుతీసి 'లెగ్ ముందుకు పడిందా, చిన్నప్పుడు తాగిన ఉగ్గుపాలు కక్కిస్తా..." అంటూ తలుపు మూసేడు.

వినాయకరావుకు ఓపిక నశించింది. తలు పు దబదబమంటూ బాదేడు. ఈసారి అతడి అక్కయ్య ఆ కుర్రాడిని ఎత్తుకుని బైటకొచ్చింది.

"నీ మనమడు భలే ముదురు మాటలు మాట్లాడుతున్నాడు" అన్నాడు.

"వాడి అమ్మ, నాన్నలతో ఫాక్షన్ సినిమాలు ఎక్కువగా చూస్తాడు. అందుకే అలాంటి డైలా గులు" అంది ఆ కుర్రాడి బుగ్గ గిల్లుతూ.

ఆ కుర్రాడిని ఎత్తుకుని "ఏరా మా ఇంటికి వస్తావా?" అన్నాడు.


"తొడగొట్టి వడగాలిలా వస్తా..." అంటూ ఆ కుర్రాడు తొడ కొట్టాడు. వినాయకరావుకు నవ్వాగలేదు. కాసేపు ఆ కుర్రాడితో గడిపి, కొన్ని ముదురు మాటలు చెప్పించుకుని, తను తెచ్చిన పాకం ముక్కల్ని అక్కయ్యకు ఇచ్చి గృహోన్ముఖు డయ్యాడు.

* * *

ఇంటికి తిరిగొచ్చినా ఆ కుర్రాడి మాటలే పదేపదే గుర్తుకొచ్చాయి. 'ఆ సాహితీ వైద్యుడు

ప్రముఖ హాలీవుడ్ హాస్యనటుడు 'గ్రూచోమార్క్' చాలా చిలిపివాడు. ఆయన ఒకసారి టి.వి. గురించి మాట్లాడుతూ ఇలా అన్నాడు.

'విజ్ఞానాభివృద్ధికి నాకు టి.వి. ఎంతో సహాయం చేస్తోంది. నిజం... మా ఇంట్లో టి.వి. ఆన్ చేయగానే నేను ప్రక్కగదిలోకి వెళ్ళి ఏదో ఒక పుస్తకం తీసి చదువుతుం టాను'.




చెప్పినట్టు ఈ చిన్ని కుర్రాడితో తనకు జరిగిన అనుభవమే కథగా రాస్తేనో!' అనుకున్నాడు. అంతే... ఇంటికి వెళ్ళగానే కాగితాలు తీసి గబగబా రాయడం మొదలుపెట్టి, చేతులు నొప్పి పుట్టేవరకూ రాసి ఆ కాగితాలు తీసుకుని సాహితీ క్లినిక్‌కి బయలుదేరాడు. అవి చదివిన ఆ సాహితీ వైద్యుడు "బావుంది... నేటి సిని మాల మీద మంచి సెటైర్.." అన్నాడు.

"నేనేదో కథ రాసి పట్టుకొస్తే టైరు, ట్యూబు అంటున్నారే! అన్నాడు వినాయకరావు అమాయకంగా. అతడి మాటలకు ఆయన నవ్వుకుంటూ. బాగానే రాసారు. చిత్రసీమలోని హింస గురించిన కథ కనుక ఈ కథకు "చిత్ర హింస" అని పేరుపెట్టి వెంటనే పంపించండి" అన్నాడు. వినాయకరావు ఆ సాహితీ వైద్యుని మాటలకు ఆనందపడి, ఆ కథని ఫెయిర్ చేసి ఆ రోజే పోస్ట్ చేసాడు.

* * *

వారం రోజుల తరువాత వినాయకరావుకు సాహితీ సంస్థ వారి నుంచి ఫోన్ వచ్చింది. "మీ కథ ప్రచురిస్తున్నాం... మీరు పేరు 'పడ్డ' రచయిత అయ్యారు కనుక మీకు ఉగాదికి సన్మానం" అంటూ ఫోన్ చేసారు.

వినాయకరావు ఆ ఫోన్ సమాచారం విని ఎగిరిగంతేసాడు. ఉగాది రోజున సన్మానంలో పాల్గొనేందుకు ప్రత్యేకంగా సఫారి డ్రెస్సు కుట్టించుకున్నాడు. ఆ రోజు కోసం కళ్ళు కాయలుకాసేలా ఎదురుచూడడం ప్రారంభించాడు.

ఆ రోజు రానే వచ్చింది. వినాయకరావు ఉత్సాహంగా సన్మానానికి తయారయ్యాడు. భార్యకు కాలేజీలో వేరే కార్యక్రమం ఉండడంతో తను ఒక్కడే బయలుదేరాడు. ఒక గంట ముందుగానే సన్మానం జరిగే ఫంక్షన్ హాలుకి చేరుకున్నాడు. వెంటనే సన్మాన నిర్వాహకులు వినాయకరావుతో "మీ కథని సావనీర్‌లో ప్రచురిస్తున్నాం, అందుకు మాకు యాభైవేల వరకూ

అవుతోంది. మీ వంతుగా ఐదొందలు ఇస్తే సరి" అన్నారు. వినాయకరావుకు ఇవ్వక తప్పలేదు. ఇవ్వకపోతే తనకు సన్మానం చేయకుండా ఆపే స్తారని భయపడుతూ ఐదొందలు వారికి సమ ర్పించుకున్నాడు.

సన్మాన కార్యక్రమం మొదలయింది. ఒక్కొ క్కరినే వేదికపైకి పిలుస్తున్నారు. వినాయకరావు వంతు వచ్చేసరికి అర్ధరాత్రయింది. ఉత్సా హంగా ఉందామనుకున్నా నిద్ర ముంచు కొచ్చింది. కునికిపాట్లు పడుతూనే స్టేజి మీదకు చేరుకున్నాడు. రెప్పపాటులో మెడలో దండవేసి, ఒక చెక్క మెమెంటో చేతికిచ్చి, వేదిక మీద నుంచి తోసేసినంత పనిచేసారు. వినాయక రావుకి దుఃఖం ముంచుకొచ్చింది. బాధ పడు తూనే ఇంటికి తిరిగొచ్చాడు.

"సన్మానం బాగా జరిగిందనుకుంటా...!" అంది సుబ్బలక్ష్మి వడిలిపోయిన తోటకూర కాడలా తిరిగొచ్చిన వినాయకరావుని పరీక్షగా చూస్తూ.

"ఔను! సన్మానం బాగానే చేసారు. చిత్ర హింస కథకు ఇచ్చిన పురస్కారం కదా" అన్నాడు క్లుప్తంగా, తన్నుకుంటూ వస్తున్న ఏడుపుని ఆపుకుంటూ.

* * *

తరువాతి రోజు ఉదయం భోంచేసి ఆఫీ సుకి బయలుదేరాడు. ప్రక్కన అద్దెకుంటున్న వారి అబ్బాయి గట్టిగా "లేజీ మేన్స్ బ్రెయిన్ ఈజ్ ఎ డెవిల్స్ వర్క్‌షాప్" అంటూ పాఠం చదువుతున్నాడు. ఆ మాటల్నే మననం చేసు కుంటూ ఆఫీసుకి చేరుకున్నాడు వినాయక రావు.

సీటులో కూర్చున్న వినాయకరావుకి పదే పదే పక్కింటి అబ్బాయి చెప్పిన మాటలే గుర్తు కొచ్చాయి. 'అవును. పనిలేని తనలాంటి వాడి బుర్ర దెయ్యాలకొంప. అందుకే ఉబుసుపోక స్వయంపాకం చేసుకు తిని అనారోగ్యం తెచ్చు కున్నాడు. ఉగాది పురస్కారం అంటూ వెళ్ళి అవమానంతో తిరిగొచ్చాడు.

అయితే నేనిపుడేం చేయాలి?" అనుకుంటూ ఆలోచనలో పడ్డాడు.

అరగంట తరువాత అతడు ఒక నిర్ణయాని కొచ్చాడు. ఒక కాగితం తీసుకుని గబగబా ఉత్తరం రాసాడు.

మేనేజరు గారికి!

నేను స్వచ్ఛందంగా పదవి నించి తప్పు కోవడం లేదు. నన్ను ఉద్యోగంలో కొనసాగించ ప్రార్థన.

ఇట్లు
వినాయకరావు.

"ఈ ఉత్తరం మేనేజరు గారికివ్వు" అన్నాడు దూరంగా నుంచుని తననే చూస్తున్న అటెం డరుతో.

అరగంట తరువాత వినాయకరావు సీటు దగ్గరకొచ్చిన అటెండర్‌కి యధాప్రకారం గురక వినిపించలేదు. సీరియస్‌గా పనిచేస్తున్న వినా యకరావు కనిపించాడు.

"ఇంటికన్నా ఆఫీసు ఆనందం... పడుకోవ డానికి కాదు పనిచేయడానికి" - తనవంకే ఆశ్చర్యంగా చూస్తున్న అటెండర్‌తో హుషారుగా చెప్పాడు వినాయకరావు.

మన శరీరంలో నాలుగోవంతు ఎముకలు పాదంలోనే ఉంటాయి